# నిజామాబాద్-కామారెడ్డి



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com



మంగళవారం 09 ఏప్రిల్ 2024 02 పేజీలు


## రక్తదానం చేయడం వల్ల విలువైన ప్రాణాలను కాపాడవచ్చు - జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి



**కామారెడ్డి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

రక్త దానం చేయడం వల్ల విలువైన ప్రా ప్రాణాలను కాపాడవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్ ఎన్ శ్రీదేవి అన్నారు. సోమవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రెడ్ క్రాస్ సంస్థ జిల్లా ప్రధాన ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రోజున బార్ అసోసియేషన్ భవనంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో పాటు పాల్గొన్న జిల్లా న్యాయమూర్తి శ్రీమతి శ్రీదేవి మాట్లాడుతూ ఒక వ్యక్తి మరో వ్యక్తికి రక్తం ఇవ్వగలిగితే అత్యంత విలువైన బహుమతి ప్రధానం చేసినట్టేనని ఆమె అన్నారు. రక్తాన్ని ఎర్ర రక్త కణాలు ప్లాస్మా మొదలైనవిగా వేరు చేసినప్పుడు ఒకరి కంటే ఎక్కువ ప్రాణాలను కాపాడవచ్చని ఆమె తెలిపారు. తల సేమియా హిమోఫిలియా వంటి వ్యాధులతో బాధపడే రోగులతో పాటు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు రక్తం ఎంతగానో అవసరమని అన్నారు.రక్త దానం చేయడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని కావున రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ఎంతో గొప్ప విషయం అన్నారు. జిల్లా ఫలానా యంత్రం తరపున వివిధ శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి రక్తాన్ని సేకరిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జిల్లా న్యాయశాఖ సిబ్బంది తదితరులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి న్యాయమూర్తి స్వయంగా పండ్లు బత్తాయి రసం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్ రెడ్డి సీనియర్ సివిల్ జడ్జి కార్యదర్శి నాగరాణి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష,బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీకాంత్ ఉపాధ్యక్షులు చింతల గోపి కార్యదర్శి సురేందర్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న కార్యదర్శి రఘుకుమార్ జిల్లా కోర్ట్ పి పి రాజు గోపాల్ గౌడ్ పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి న్యాయ ఉద్యోగుల అధ్యక్షుడు భుజంగరావు జిల్లా కోర్టు సూపర్డెంట్ వెంకటరెడ్డి శ్రీధర్ నాగేంద్ర జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ పర్యవేక్షకుడు చంద్రసేన్ రెడ్డి వీళ్ళ ఖాన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు దేవా విజయలక్ష్మి మరియు న్యాయవాదులు నరసింహారెడ్డి సలీం తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనానికి తప్పని తిప్పలు.

- ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని విద్యార్థులు.
- చోద్యం చూస్తున్న అధికారులు పట్టించుకోని విద్యాశాఖ

**కామారెడ్డి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**

కామారెడ్డి జిల్లా విద్యాశాఖలోని సుమారు 1044 పాఠశాలలున్నప్పటికీ ఆయా పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అద్వాహనంగా మారింది దీనిపై అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉంది .ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో అరటిపండ్లు గుడ్లు లేకుండా కేవలం పప్పుచారుతో సరిపెడుతున్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మధ్యాహ్న భోజన పథకానికి కొందరు ఏజెన్సీ నిర్వాహకులు తూట్లు పొడుస్తున్నారు .దీని విషయంలో ఆరా తీయగా సకాలంలో బిల్లులు రావడంలేదని ఆందోళనవ్యక్తం చేస్తున్నారు .అందువలనే అంతంత మంత్రంగానే భోజనాలను పెడుతున్నారు. దీనిపై ఉపాధ్యాయులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. విద్యార్థులకు అందవలసిన నాణ్యమైన భోజనం విషయంలో గుడ్లు , పాలు కామారెడ్డి పనులు అందడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .అధికారులు పట్టించుకోకుండా వారి పైన పర్యవేక్షణ లేకుండా పోవడంతో ఏజెన్సీ నిర్వాహకుల ఇష్టారాజ్యంగా మారిపోయింది. దీంతో ఏమీ చేయలేని ఉపాధ్యాయులు ఇటు అధికారులను కానీ అటు ఏజెన్సీ నిర్వాహకులను గాని ఏమి చెప్పలేకపోతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ సంక్షేమ సంఘం అధికారులు వెంటనే చోరువ తీసుకొని వెంటనే చొరవ తీసుకొని విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని విద్యార్థుల



తల్లిదండ్రులు కోరుతున్నారు .అంతేకాకుండా రిమోట్ ఏరియాలలో పనిచేస్తున్న గిరిజన తండాల లో గల పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు పెట్టకుండా బోధనలు సాగిస్తున్నట్లు సమాచారం. దీనిపై జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ కరువైపోయింది జిల్లా విద్యాశాఖ అధికారి మరియు మండల విద్యాశాఖ అధికారులు అంటి ముట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు ఒక్కసారైనా మధ్యాహ్న భోజనం పై పర్యవేక్షణలు కరువైపోయినాయి దీనిపై జిల్లా స్థాయి అధికారులు జిల్లా కలెక్టర్ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వెంటనే క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి ఆయా సంబంధిత మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుల పై చర్యలు తీసుకొని నాణ్యమైన పోషకారమైన ఆహారాన్ని అందించాలని ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తా ఉన్నారు..



## బడి పిల్లలకు దుస్తులు పంపిణీ

**నాగిరెడ్డి పెట్.ఏప్రిల్ 08 సూర్య మేజర్ న్యూస్:** నాగిరెడ్డి పెట్ మండలం లోని రాఘవ పల్లి గ్రామం లోని యం పి యూ పి ఎస్ పాఠశాల లో ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు సోమవారం మస్త్యాల ప్రవీణ్ కుమార్ కీర్తి శేశు లైన తన తల్లిదండ్రులైన మూస్త్యాల రామవ్వ జగదిశ్వేర్ జ్ఞాపకార్ధం వారి పేరిట దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు దుస్తుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడారు ఈ కార్య క్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు నునుగొండ ఎస్ యన్ మూర్తి. శ్రీ లత. మేఘా మాల తో పాటు తదితరులు పాల్గొన్నారు




## సిఐ ఆర్ పోర్టల్ ద్వారా పోయిన మొబైల్ పోన్ ను బాధితుడికి అందజేత

**ఎల్లారెడ్డి. 08 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్.**

సీ ఐ ఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ ను సోమావారం బాధితుడికి అందించినట్లు ఎల్లారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ తెలిపారు ఆయన మాట్లాడుతూ ఎల్లారెడ్డి మండల కేంద్రంలో 17/12/23 లో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం కు చెందిన రత్నవత్ శంకర్కు చెందిన ఒప్పో మొబైల్ ఫోన్ను పోగొట్టుకున్నాడని ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు దాంతో ఎల్లారెడ్డి పోలీసులు సి ఐ ఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి ఫిర్యాదుదారుడికి అతని మొబైల్ ఫోన్ ను సోమావారం అందించామని తెలిపారు.అనంతరంసబ్ ఇన్స్పెక్టర్ బొజ్జ మహేష్ మాట్లాడుతూ ప్రజలు కూడా ఎలాగూ పోయాక పోలీసులు వెతికి పెడతారు కదా, అని నిర్లక్ష్యం వహించకుండా మొబైల్ ఫోన్ల విషయం లో జాగ్రత గా వుండాలని పలు సూచనలు చేశారు ఫోన్లో విలువైన సమాచారం ఉంటుందని కనుక ఫోన్ పోగొట్టుకునేంత నిర్లక్ష్యం వీడి జాగ్రత్తగా ఫోన్లు కాపాడుకోవాలని తెలిపారు.




## విద్యార్థినికి లాప్టాప్ అందజేసిన ఎమ్మెల్యే కేవీఆర్



**కామారెడ్డి,ఏప్రిల్ 08,సూర్య మేజర్ న్యూస్,**

కామారెడ్డి పట్టణానికి చెందిన ఎంబీఏ చదువుతున్న విద్యార్థినికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో లాప్టాప్ ను కామారెడ్డి ఎమ్మెల్యేకాటిపల్లి వెంకట రమణారెడ్డి అందజేశారు. విద్యార్థిని ఉన్నత చదువుల కోసం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అందజేసిన ల్యాప్టాప్ను అందజేసినట్లు తెలిపారు. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండాలని విద్యార్థినిని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లి తండ్రులు రోటరీ క్లబ్ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని వితరణ చేసిన విడిసి సభ్యులు



**బిక్కనూర్, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్:**
మండలంలోని జంగంపల్లి గ్రామాభివృద్ధి కమిటీ సహకారంతో గ్రామ ప్రజల అంతిమ సంస్కారాల కొరకు రెండు లక్షల 30 వేల రూపాయల విలువచేసే వైకుంఠ రథాన్ని సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌకర్యార్థం గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వైకుంఠ రథాన్ని వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శివలింగం, మాజీ సర్పంచ్ నరసింహులు యాదవ్, సెక్రెటరీ బాబు గ్రామస్తులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**బిక్కనూర్, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్:**
మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఎంపీపీ గాడ్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం



ఆయన మాట్లాడుతూ తనను బర్రెల కొట్టం నుండి వచ్చాడని అనడం రైతులను విమర్శించడమే అని అన్నారు. కామారెడ్డిలో కెసిఆర్ ఓడిపోవడానికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ కారణం అన్నారు. గతంలో నువ్వు కూడా మిరపకాయలు అమ్ముకొని బతికావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కుంట లింగారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గాండ్ల సిద్ధిరాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు అందే దయాకర్ రెడ్డి, నాయకులు కోక స్వామి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన మర్లు సాయిబాబ

**ఎల్లారెడ్డి 08 ఏప్రిల్ సూర్య మేజర్ న్యూస్**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలో 12వ వార్డ్ లోని సొసైటీ కార్యాలయం సమీపంలో గల భవన నిర్మాణ కార్మిక సంఘ భవన ప్రాంగణం వద్ద సోమవారం జరిగిన కార్మికుల సమావేశంలో ఎల్లారెడ్డి మండల భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా మర్లు సాయిబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు ఎన్నికైన సాయిబాబు మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న కార్మికులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల హక్కుల కోసం, మరియు స్థానిక కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, కార్మికులను ఐకమత్యం చేయడానికి ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ నాయకులుగా మండల ఉపాధ్యక్షులుగా సాయిలు, ప్రధాన కార్యదర్శిగా కాంతారావు, కార్యదర్శిగా దావీద్, కోశాధికారిగా లక్ష్మణ్, సలహాదారుడిగా శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలతో జంపింగ్ లకు తాత్కాలిక బ్రేక్

### - బిజెపిలో చేరకుండా అడ్డుకుంటున్న ఎమ్మెల్యే

**బిక్కనూర్ ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్ :**
బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరుదాము అనుకున్న ప్రజా ప్రతినిధులకు దారులు మూసుకుపోవడంతో, ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీలో చేరాలని సర్వం సిద్ధం చేసుకున్న



మండలానికి చెందిన ఎంపీటీసీలు, మాజీ సర్పంచులకు బిజెపి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అడ్డుకట్ట వేశారు. ఎంపీ బీబీ పాటిల్ ద్వారా నేరుగా వెళ్లి పార్టీలో చేరితే ఆర్థికంగా లాభపడుతామని ఆశపడ్డ నాయకులకు ఆశాభంగం కలిగింది. నియోజకవర్గంలో తనకు తెలియకుండా ఎలాంటి చేరికలు ఉండకూడదని బిజెపి ఎంపీ అభ్యర్థి బీబీ పార్టీలకు సూచించడంతో, పార్టీలో చేరుదాము అనుకున్న సదరు నేతల పేర్లను ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పరిశీలించి, వారి చేరిక వల్ల పార్టీకి లాభం జరగదని, నష్టం జరుగుతుందని, పార్టీలో చేరితే ఏమీ ఆశించకుండా స్వచ్ఛందంగా చేరాలని ఆదేశించడంతో పాటు, ఆదివారం బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీని వదిలిన వారిని, పార్టీని కొందరు నేతలు వెళుతున్నారని సమాచారంతో సమావేశంలో పరోక్షంగా ఆగ్రహం వ్యక్తం చేయడంతో బిజెపిలో చేరాలని అనుకున్న నేతలకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి.

## మత్తడి పోచమ్మకు నేడే ఎడ్లబండ్ల ప్రదర్శన

### - జాతరకు ముస్తాబైన మత్తడి పోచమ్మ ఆలయం



**లింగంపేట్ 08 సూర్య మేజర్ న్యూస్**
ఉగాది పండుగను పురస్కరించుకొని లింగంపేట్ మండల కేంద్రంలో ఉన్నా మత్తడి పోచమ్మకు నేడు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తారు.ప్రతి ఏటా ఏప్రిల్ మాసంలో ఉగాది పండుగను లింగంపేట్ గ్రామస్తులు ఘనంగా జరుపుకుంటారు.అదే రోజు మత్తడి పోచమ్మకు ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించి రెండు రోజుల అనంతరం రథోత్సవం, కుస్తీ పోటీలు,నిర్వహిస్తూ మత్తడి పోచమ్మ జాతర నాలుగు రోజులపాటు జరుపుకుంటారు.మత్తడి పోచమ్మ ఆలయాన్ని అందంగా అలంకరించారు. కోరిన కోరికలను నెరవెర్చే ఇలవేల్పుగా మత్తడి పోచమ్మను కొలుస్తారు.మత్తడి పోచమ్మను దర్శించుకునేందుకు మండల ప్రజలతోపాటు వివిధ మండలాల భక్తులు ఉమ్మడి జిల్లా నిజామాబాద్,కామారెడ్డి,మెదక్ జిల్లాల నుండి భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణీ

**బిక్కనూర్ ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్ :**
మండలంలోని ఉపాధి హామీ కూలీలకు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వడదెబ్బ తగలకుండా వారు పనిచేసే చోట మండలంలోని అన్ని ప్రాంతాలలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నట్లు మండల వైద్యాధికారి యెమీమా చెప్పారు. ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ నివారణ పై అవగాహన కల్పిస్తూ ఆశా కార్యకర్తలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారని, ఉపాధి హామీ కూలీలు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



## అవినీతి రహిత కామారెడ్డిగా చూడటమే నా లక్ష్యం

### - ఇకపై రూపాయి అవినీతి జరగనివ్వను, అవసరమైతే మరో యుద్దానికి సిద్ధం: ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 8, సూర్య మేజర్ న్యూస్**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డిలో రాజకీయ మార్పు రావాలని కోరుకున్నా, అవినీతి రహిత కామారెడ్డిగా చూడటమే నా లక్ష్యమని, రాష్ట్రంలో ప్రభుత్వం మారగానే అవిశ్వాసం పెట్టి పదవుల నుంచి దింపేయడం రివాజుగా మారిందని అన్నారు. రాజకీయ స్వలాభం కోసమే ఏ ప్రభుత్వం ఉంటే ఆ పార్టీలోకి మారడం మంచి పద్ధతి కాదని, కామారెడ్డి మున్సిపాలిటీలో గత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 12, బీజేపీ 8, స్వతంత్రులు 6, బీఆర్ఎస్ 29 కౌన్సిలర్ స్థానాలు గెలిచారు. కాలక్రమేణా కౌన్సిలర్లు పార్టీలు మారుతూ వస్తున్నారని, ప్రస్తుతం నాలుగు కౌన్సిలర్ స్థానాలు ఉన్న కాంగ్రెస్ 27 కు చేరుకుందని గుర్తుచేశారు. నిట్టు జాహ్నవిపై అవిశ్వాసం పెట్టడంతో చైర్మన్ పార్టీకి సంబంధించిన 10 మంది అవిశ్వాసానికి మద్దతిచ్చి చైర్మన్ ను పదవి నుంచి తప్పించారు. కామారెడ్డి మున్సిపాలిటీలో అవినీతి అంతమైందని, ఇకపై నీతివంతమైన పాలన అందిస్తామని, అవినీతి జరిగితే మరో యుద్దానికి సిద్ధం అని ప్రకటించారు.

## తపస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

**కామారెడ్డి ఏప్రిల్ 8:సూర్య మేజర్ న్యూస్**
కామారెడ్డి పట్టణంలోని స్థానిక ఎస్సీ వాడ పాఠశాలలో తపస్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు సోమవారం ఎస్సీ వాడ పాఠశాలలో తపస్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు రాఘవరెడ్డి సమక్షంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది ఉత్సవాలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు షడ్రుచుల పచ్చడి పిన్ని చేయడం జరిగిందని రాఘవ రెడ్డి తెలిపారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తెలుగు సంవత్సరం సందర్భంగా విద్యార్థులు తమ ఉన్నత ఆలోచనలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన కోరారు విద్యార్థులకే కాకుండా ఉపాధ్యాయులకు కూడా నూతన సంవత్సరంలో అన్ని శుభాలే జరగాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ వాడ ప్రధానోపాధ్యాయులు మధుకర్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ భిక్ష పెట్టిన నాయకుడి పై ఆరోపణలు సిగ్గుచేటు

**బిక్కనూర్ ఏప్రిల్ 8 సూర్య మేజర్ న్యూస్:**
రాజకీయ బిక్ష పెట్టిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తిలి శ్రీనివాస్ ఎంపీపీ గాల్ రెడ్డి ని హెచ్చరించారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరికీ తెలియని వ్యక్తిని ఎంపీటీసీగా గెలిపించి, ఎంపీపీగా అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పై ఆరోపణలు చేయడం తగదని, టిఆర్ఎస్ పార్టీలో గెలిచిన నువ్వు దమ్ముంటే వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఖాజాపూర్ గ్రామంలో కనీసం వార్డు మెంబర్ గా కూడా గెలవని, గంప గోవర్ధన్ రైతు కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి అని, ఆయన గురించి మాట్లాడే అర్హత ఎంపీపీ కి లేదని, నీకు చిత్తశుద్ధి ఉంటే ఎంపీపీకి, ఎంపీటీసీకి రాజీనామా చేసి పోటీ చేయాలని, ఇకనుండి నువ్వు ఎక్కడ పోటీ చేసిన నీకు డిపాజిట్ రాకుండా ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అందే మహేందర్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు దాయారి సాయి రెడ్డి,, రామేశ్వర్ పల్లి సొసైటీ చైర్మన్ నాగర్తి భూమిరెడ్డి, ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాల మల్లేశం, పార్టీ సీనియర్ నాయకులు సరస్వతి ప్రభాకర్, ముదాం సత్తయ్య, వంగేటి చిన్న నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.